సుభ-   చుట్టుకీర్తన—కేమూరి—అటతాళం.

పల్లి నాథా నామనవినుమా | నాప్రాణనాథ ||నా||

అను| నాథా నామనవినూ | నాయు ఫ పనూబందె ||నా||
నాథా నాథా | నాప్రాణనాథ ||నా||

1. గాంధర్వగాచుటకు | గలహింపగానే
నిచపాతేసియుకునూ | నిలనాము ధనమూ ||ని||

2. పదమాలాత్మకుడైన । స్వామి శ్రీహరితోడ
కదనామొనరింపకుమా । కల్మషరహిత ॥క॥

3. పదమూలకు మ్రొక్కెద । బావమాటయు వినవా
సదయుడౌ సవ్యసాచాఖ్యుని । సమముగతి బోధించిన ॥నా॥

అర్జు- (కోపముతో) కాంత! క్షత్రియులమై జగంబునజన్మించి, దేశప్ర
ఖ్యాతిగాంచిన, వీరులమై యుండ, నట్టి నీచవాక్యంబులాడెదవేల.

[illegible]

1. వసుదేవపుత్రి । నరునకూర్పుటె వినుతా శ్రీగాత్రి ।వ॥
మి। నిసుగు ... । ... దెలిసి వానిని
... నాథుని ... । ... సద్గుణము ... ॥వ॥

సుభ- 2. ప్రాణేశ ... । ప్రాణ ... ప్రా॥
మి। గాన ... । ... కప్పగింపుము
గాన ... । ... ॥ప్రా॥

అర్జు- 3. ... । ... ॥వ॥
మి। ... । ... తగలబెట్టుట
ప్రయత్నమై ... । ... ॥వ॥

సుభ- 4. ... । ... ॥ప్రా॥
మి। ... । ... చక్రి
... । ... ॥ప్రా॥

అర్జు- 5. యుద్ధ ... । ... ॥వ॥
మి। మొద్దు ... । మొగ ... సిగ్గులేదా
నద్ధరించి ... చెప్ప । ... మోహిలనిబ్బుట ॥వ॥

సుభ- 6. ... । నేనెంత ... తెలుపుట ॥ప్రా॥
మి। సతి ... । ... నప్పుకోనెదరు
నేతిబీరకాయ ... । నీమనాథుని ... ॥ప్రా॥

అర్జు- 7. యువిద వినుమికనూ। గుద్దేశమెల్లను గురుని విడకనుమూ వ॥
మి। నవినయముగను వినువ డనుము । సంగరంబున గెలువు మనుము
కవియు సన్యాశాఖ్యనేన్ని । గరళకంఠుని పాదమూన ॥వ॥

అర్జు- బోటీ! యిట్టి మాటలను యుపదేశించుటకా! యంతదూరము
నుండి యిచ్చటికి వచ్చితివి, యిక చాలును పొమ్ము.

సుభ- అయినను మాట చెల్లించరా!

అర్జు- నాడు నేను తీర్థయాత్ర వెళ్ళుచుండనై తిరుగునపుడు మాయన్న
నన్ను తీసుకువచ్చి నీకు పాణిగ్రహణ మొనర్చునప్పుడే నీ మాట
చెల్లించెది యిక నీ వరుగ వచ్చును.

సుభ- (తనలో) ప్రాణేశ్వరుడు నట్టిన నట్టు వినకనుండె, నేనేమి చే
యగలదాన. (అని నిష్క్రమించును)

అర్జు- (సహదేవునిజూచి) సోదరా మన కుటీరములకు పోదమురమ్ము.
(అని నిష్క్రమింతురు.)

తృతీయాంకము సంపూర్ణము.





గయోపాఖ్యాన నాటకభజన.

చతుర్థాంకము.



ద్వారకాపురంబున నొక రమ్యసౌధాంతరంబులో
శ్రీకృష్ణ బలరామ సాత్యకులు ముచ్చటించుచుండ
(అక్రూరుడు ప్రవేశించును.)

కృష్ణు- అక్రూరుడా! పాండు పుత్రులు కుశలమేన?

అక్రూ- (సందేహించుచు) అకుశలము గాక నేమి!

కృష్ణు- చుట్టుతీగవ—పావేరి—చతురశ్రి—ఏక లాగు-

1. పల్ల! సందేహమేలా నీకూ। సరిగున దెల్పుమయ్యా
అను! సందరూ క్షేమమేన। నాదాంచిర నిన్న ॥సం॥

బల- 2. గయుడు ద్వైతవనమూలందు। కన్పడిచెంతను యుండెనలేదా
నయనములోడ యుల కాంతేయులు। నరహరి మాటను విని
రాలేదా ॥సం॥

సాత్య- 3. నమన శక్యముగానీ। నామహాటడవిలోన
కనుంబుమములా నొందుచు। గడపుచుండెన దినమూలెల్ల ॥సం॥

అక్రూ 4. సందరూ క్షేమమయ్యా। నన్నివిధముల సందరుబల్కా
కద మే కర్తవ్యమయ్యా। గాంచీ పాండవులుండె ॥సం॥

కృష్ణు- వ. క్రొవశ్రిములో జోనా! దుర్మార్గులంద రన్నివిధంబులుగా
పలికిరిగా, తరువాత, తరువాత.

అక్రూ- (చుట్టుకీర్తన—మోహనరాగం—చతురశ్రి)

పల్ల| నిను కుశలవార్తలడిగ కృష్ణా । నేరము ౨ గాఁగొనుము ధర్మజు ॥నీ॥

అను| కదనమికను మాతో యూహింపము । గయుఁ గాచి పర్థుఁగావు

మనియెను ॥నీ॥

మి| సదమలాత్మ కుంతి నేర్పినిష్ఠయు । సవ్యసాచి కనెను నిలజుంతు

బేధమెంచనేలము మ్మా । స్లినంగి ధర్మజుఁడు వెము ననుముల మిమ్మతిఁ నే॥నీ

చ| విధము దెలసి స్వల్పకార్యమునకై । వేరుసేయ తగదు యనుచు
[బల్కెను

మాధవా నిన్ను నమ్మినారమని యెను । మాద్రిపుత్రు లెల్లవేళ
[లందున

మి| సధములగుమ మాట కెగ్గు జెప్పిరి। నందనన్ని విధములుగా బల్కిరి।

సదయులైన వారు జెప్పినవి వింటిక । సన్యాసాఖ్యుని బ్రోచిన
[శ్రీహరీ ॥నీ॥

కృష్ణ- ఓరీ! విశ్వాసహీనా? పాండవమూర్ఖ్యమా, చిరకాలము నీలాభము నకై యపరిమిత స్నేహంబుజేసి, నన్నిట్టుల మోసపుచ్చితివి నా ప్రాణమిత్రుడవనుకొంటిని. గాని నింతవాడవైతివని యెరుంగ. మన బాల్యస్నేహంబునైననూ, తలంపవైతివి. మీ వానిత్తముగదా! యూమర్యోధనాధులతో నిష్కారణముగా వైరము దెచ్చుకొంటిని నన్నివిధములా మీవలన నష్టమేకల్గెను.

చ. సవినయ మెల్లజూపితివి । చక్కగమమ్ముల వంచినాడవౌ

యవినయ బుద్ధిచేతనిటు । లత్యధికంబగు కీడు జేసినా

వవుదువు ప్రాణమిత్రుడవు । పార్థుడ నీకిటుచేటుగల్గెనా

యెవరిటు నీతినేర్పిరో । యేగతినైన దలంపలేవొకో.

వ. అక్రూరా! నీవింకవరుగుము. ముందు జరుగబోవు కర్తవ్యమాలోచించెద. (అక్రూరుడు నిష్క్రమించును)

పార్థు- అగ్రజా! మాచెల్లెలు సుభద్ర నభిమన్యుకుమారుని వెంటబెట్టు
కొని యిదేవచ్చుచున్నది. యామెయేమి వచించునో వినెదము.
(అంతట సుభద్ర కన్నులు తుడుచుకొనుచు విచారముతో ప్రవేశించును)

సుభ- చుట్టుకీర్తన—రాగము.

అన్నా నామాటవినుమన్నా సంతాపము బాపుమన్న కష్టముల
ద్రోయక న్న ॥అ॥

అన్నానామాట చెలువుగవినుమయ్య న్న । చెలువుగ నామాటవిను ॥మ॥
దీనరక్ష దిక్కుగానిలేనె । దీనురాల గాచుమన్న ॥అ॥
నసయను సన్నాగ ధూర్య । నాదరించు శ్రీరమేశ ॥అ॥

వ. అన్నా పాండుపుత్రులను చిన్నతనమునుండి పెంచి పృథ చన్నావుమే
నా; నీమరదియంచు రక్షించుచున్నది. యింతకన్నవేరజూపుటతగదు

కృ- (క్రోధముతో) యేమిరా! నీపుట్టిస్వభావానకగుణము, నీభర్తగూ
మంచివారుగారు మేమేయధములుగాను, నీకగుపడుచుంటిమి. నే
రమునీమగనిదికాదు నాదియే. యేమందువా?

సీ. నీకాంతుతోడను । నేకాంతముగినేను
సిలలోన దిరుగునా । నేరమేను
యన్నమాటలువిన్న । యాధమునజయునకూ
నిన్నిచ్చి నడియునా । నేరమేను
జిన్ననాటనుండి । జెలిమిజేసియు నేను
నెగ్గుజేయకయుండ । నేరమేను
గర్వితులైవారు । గావించు పనులను
నేమరచియుంటినా । నేరమేను
తే. గీ. యిలను సతనికి మేల్జేయు । నేరమేను
నేరమేమియు జేయక । నేరమేను

[illegible] | [illegible]

నె [illegible] | [illegible].

సుభ. [illegible] — [illegible] — [illegible].

పల్లి అయ్యో [illegible] | [illegible] గునా

అను। క [illegible] | [illegible] ॥

మి। నెయ్యము [illegible] | [illegible] మొక్కి యిచ్చియు

న [illegible] పండ్లి [illegible] ॥వ॥

చ॥ [illegible] | [illegible] మకి వాన్ని

జే [illegible]

మి। [illegible] | [illegible] సవిక

జక్క [illegible] | [illegible] చుహారివై ॥య॥

కృష్ణు. అమ్మాయీ [illegible].

చుట్టుకొ [illegible] — [illegible] — [illegible] కము.

పల్లి యే [illegible] | [illegible] గుణమే ॥యే॥

అను। ప్రేమ [illegible] | [illegible]

మి। లేమ కెంత పుట్టినాట [illegible]

నేమి [illegible] | [illegible] చక్కెరే ॥యే॥

చ॥ చారెచిరె [illegible] నల్ల | [illegible] ము

కోరిన పశుగణము నెల్ల [illegible] ము

మి। సరిలేక [illegible] | [illegible]

గరితెల్ల [illegible] | [illegible] కురు | యే॥

సుభ. వ. అన్నా! [illegible] ములుకులు

గాని. (అః యేమ్పుచు)

కృష్ణు. సోదరీ! యిదినిక్కము [illegible] మాటలేల.

తే. గీ. అతిని దాపగనేలను । యబలవినుము
నేనుబ్రతికెద నీభర్త । నీల్గు నుము
మగనుబ్రతికించు నీమోల్ల । మసలుచున్న
నన్నజవ్వోపటంచు నీ । యాత్మనమ్ము.

అభి- మామలారా! యనేకవందనములు. పసమాన దుర్వారప్రతిజ్ఞలచే
నేల మమ్ముల్తూలనాడెదరు. శాంతింపుడు. శాంతింపుడు.

చుట్టుకీర్తన— భూపాళరాగం— ఆదితాళం.

పల్లె విను మోనన్నమామ । వైరమేలమా తండ్రితో ॥వి॥
అను। ఘనశుభంబు తెల్లగూర్చి । గాచిన తండ్రివినీవు ॥వి॥

1 మున్ను సర్వగుణాధివని । నిన్ను రెన్ను చుండగాను
పన్నగ శయనాసేకు । భార్యమెరిమా మేను ॥వి॥

2 నిన్నెనమ్మి నారమికను మా । నేరమేమిలేదుమామ
తనువులు నిలువప్రథరప్పై । తల్లిమొగము నైనజూడు ॥వి॥

(బలరాముని పాదములనుబట్టుకొని)

3 ధన్యుడవే తెల్లమామ తగవుదీర్ప లేవైతివి
సన్న్యాసాఖ్యునిబ్రోచిన । స్వామిమమ్ము దయనుజూడు ॥వి॥

బల-

ఉ. బాలుడవయ్యునీవు జతి । వాదమువు తండ్రికి మోరికూళ నీ
లీలను మాకుజూపితివి । లేశము దోషమటంచు మెంచక
యేలనయిట్టి సంగతులు । మెవ్వరు నేర్పిరినీకు యిట్టుల
చాలు నికేలపొమ్ము పలు । సారుఖ వల్కకు నిందపాత్రకా.

కృష్ణు- ఓరీకృష్ణా!

ఉ. వారిరగిల్లు కిట్టముల । వారిజనాభుడు జూచుచుండెనక
గౌరవమింత లేకనను । గంగను గల్పితిరోరి డింభకా

నోరున మూయుమోరి నిక ।పుత్రికవౌనువు వారికీ మెడగా
మారవు కుమ్మరామకడ । మాటున నిత్తడిచెంబులుంచునే.
సుభ. (తనలో) పిరికిరువురకును, యుద్ధము తప్పకజరుగును. నేనేమిచేయ
గలదానను. అయినను మానదెనెల నిరువురను పంపిజూచెదను.
(అని సుభద్ర అభిమన్యునితో నిష్క్రమించును)
కృష్ణు- అన్నా బలరామా! మనము యిక యుద్ధమునకు పోవుదమురమ్ము.
(అనుచుండగా రుక్మిణి ప్రవేశించును.)
రుక్మి. ప్రాణేశ్వరా! ధన్యోస్మి ధన్యోస్మి (అని నమస్కరించును)
చుట్టుకొట్టు—సింధుభైరవి—ఏకతాళం—త్రిపుట
పల్లి పార్థుని గావుమునాథ ॥పా॥
అను। వ్యర్థముగా నతనిద్రుంచ । వదునమునకునె ప్రాణనాథ ॥పా॥
1 నీచెల్లెలు మొగముజూచి । నేరమున్న మన్నించి నేలు
కావరక్షించునట్టి కర్తవునునూ । మంచి ఘనుడవులె మూ ।
ద్రుంచ తగునవి నూమా॥
మి। దేవదేవ దివ్యరూప । దిక్కు నీవె జగములెల్ల
కావుమయ్య యమలచరిత । కరుణజూచి యతనినేలు ॥పా।
2. కృ- ఔను పోపోవే మానిని ।ఔ॥
ఓవిదర్భరాపుత్రి । యూరకోనుము చాలునిక
యా వినమ్ముకగ నీకు । యధిక ప్రియమవే నాలు నాకుగల్లదే
యతనితో యుద్ధమువలదె । నీకే నేరము గాదె
మి। నీవు సిగ్గుదెచ్చుకోనుము । నేను సకల రాజులలో
జావు మనుచు తలగొరిగెతెజంపలేక విర్గునాని చెల్లెలగావె ॥ఔ॥
3. రుక్మి- దేవా నను దిట్టినను । స్థిరముగ బ్రోవుము పార్థుని
నేవిధమునన్నైనగాని । నేలుమునాథ । చిన్నాతనమునగాదా ।
మైమరిచిముంగిరిగాదా।

చ| నట్టివాని ద్రుంచ నీకు । న్యాయమౌన నాథ
పట్టినమాటగామనెఱుగు । పరసన్నాథశాఖ్యవరద ॥పా॥

కృష్ణుడు.

ఉ. యేమిటుబల్కుచుంటి విక । యేలనుపొందె నీతిలేవటే
భామిని కేలకాగ్రహమని । వాసవులందరు చెల్లుగాదు పో
చేమియు నాకు వల్లదిక । నేగుము సద్దిభమున్ నేరంగకన్
కామిని లోకకుంచు నిక । కాంత నాదిక్క దరపంగ బోకుమా.

రుక్మి. కలలో సత్రాజేశ్వరుండు నేజెప్పిన తప్పక వింటానని వచ్చినందులకు మంచి గర్వభంగమయినట్టు చేసినారు నన్ను దిట్టుటయే గాక, మానభంగమును కూడా నిండజేసిరి, పురుషు లెన్నడూ నమ్మరాదు అవసరమున్న నన్ను మరిచితిరో జూపింతురు, తదుపరి బాసినకష్టము చూడకనే పోదురు.

(అని కన్నకాత్రై నిష్క్రమించును.)

(అంత సత్యభామ ప్రవేశించును.)

సత్య- చుట్టుకోద్ర — హిందూస్తానితోడి — చాపుకళ).

పల్లవి। నాథా యిట్టి ప్రీతిచ బూనిరి । ఇదిచితిరో
అను। వాదామెందుకు నాతో । సైరణకేను చాలింపుము
బాధపెట్టగనేల । భర్త నీవు సుతలి ॥నా॥

1. అర్జునుండు నుగుణతన్ మనవిచెల్ల బలుకుచుండ
నిర్జరులెల్లను మెచ్చగ । నీచెలిగా నిచ్చితివిక
దుర్జనుండనగ యతని । దోషమేమొ తెలియకుండె
ధూర్జటికై నను వెరువక । కూరమును నాలోచింపుము ॥నా॥

2. కామితములు దీర్పకట్టి । ఘనబలుండ ననియు మిమ్మ
స్వామి నిన్ను భువిని పార్థ । సారథి యని బల్కుచుండ

నీమదిలో కలత । నికనేల రమాకాంతుడ
కామితములు నొసగుమికను । కవిసన్యాశాఖ్యు కెపుడు
లేమపల్కులైన వినవు । లిలను మీకు ధర్మమేన ॥నాథా॥

కృ- వ. అర్జునునితోటి యుద్ధముమాని, యేమర్జునునితోటిజేయమనియెదవు.

చుట్టుకీర్తన—జంగ్లారాగము—చతురశ్రి.

పల్ల। సత్రాజిత్తాత్మజ వినుము । సమరిమేల మానవలెను ॥స॥
అను। ఆత్మతలమున నీనలనే । గాజులు తొడిగించుకొని
చేతిగాని యటులనేను । చేతులు గట్టుకయుండ
1. యెంతదానవే నీవు । యెరవు లేక బలుకుచుంటివి
సంతఃపురమున శమంతకమణి నపహరించె శౌరి యని, నిందమోపిరే
నన్నూ దిగులుపెట్టిరే । పెద్దరిభూలు నవ్విరే,
మి। అట్టి వారియింట బుట్టి । యూర యెంత జాణవౌదు
నెట్టివెంచి మున్ను నన్ను । నీయెడమ కాలితో దన్నితివే ॥స॥
వ. ఓసీ, కులటా! యింక నీవు చక్కట్లను జెప్పబోకుము, నీవు
యింక నరుగవచ్చును.
సత్య- (తనలో) పురుషుల వ్యవహారమునకు స్త్రీలుయేగను పోరాదు
పోయిన నావలనే అనవమానము పాలగుదురు నేను జెప్పిన వినుదు
రని వచ్చియుంటిమి యీ పరాభవము యింతచాలును నున్న
యెట్లుపూరునో. (అని నమ్రముగ్రమించును.)

కృష్ణు- అన్నా. బలరామ! అనుజా సాత్యకీ! యిటు వినుము యుద్ధము
నకు సంసిద్ధులగు శూరాగ్రేశ్వరులును ప్రద్యుమ్న సాత్యకీ
ప్రముఖకుమారులున్ను, నింకా మనకు సహాయులైయున్న
సమస్త ప్రభువులున్నూ, మహారథులై యుండవలెను, యాదవు
లనందరిని సమరధులై యుండ నాజ్ఞనంపుము. అన్నా, నీవు

ప్రధాన సేనాధిపతివై యుండి సమరము నిర్వహింపవలయును మరియు యీ మహా యోధులనందరిని ద్వైతవనమందున్న పాండవుల పాలికి దోడ్కొని రమ్ము.

బల } సాత్య } గోపాల కృష్ణా! యట్లే సంసిద్ధులమై యుందుము.

(అని నిష్క్రమించును)

చతుర్థాంకము సంపూర్ణము.





గయోపాఖ్యాననాటకభజన

పంచమాంకము

(ద్వైతవనముందొక యుద్యానవనము)

(ధర్మరాజ భీమార్జున నకులసహదేవులు ప్రవేశింతురు)

ధర్మ- అనుగుకీర్తన—నాదనామక్రియరాగం—అటతాళం

గరుడధ్వజునీతోడ । కయ్యా మెట్లాడుదును

ధరనూ యికనేనెటుల ! ధర్మము దప్పుదునూ ॥గ॥

(అప్పుడుకృష్ణభగవానుడు బలరామునితో ప్రవేశించును.)

ధర్మ- సోదరులార! శ్రీకృష్ణుండదే వచ్చుచుండె నెదుర్కొందములెండు.

(అని తమ్ములతో, యెదురుగానడచి) శ్రీకృష్ణ బలరాములార!

యనేక వందనములు.

కృ- మీసహోదర పంచకమునకు మంగళము.

బల- ధర్మరాజా మీకందరకూ స్వాగతము.

కృ- ధర్మరాజా! నేనున్వయముగా నడుగుచుంటిని గయునివిడువరుగదా?

ధర్మ- యేలాగున విడువగలము, ధర్మవ్యతిరేకముకాదా మహాత్మ.

కృ- అట్లయిన యుద్ధమునకు సిద్ధముగా నుండుము.

అర్జు- బావా? యిది తమవంటివార్కి సమ్మతకార్యముకాదు.

(అంత యుభయపక్షసైన్యంబులు నిశ్చేష్టులై యుండ కృష్ణార్జునులు యిరువురూ యుద్ధరంగమునన్ ప్రవేశింతురు.)

(కృష్ణార్జునుల యుద్ధరంగము.)

కృ- చుట్టుకీర్తి — మోహనరాగం — చతురశ్ర.

పల్లి॥ యోప్రియనేస్తుడ నోరెటులాడెర । యుచితమటర వెడగుమాట
లాడుట ॥యో॥

అను॥ జూపినానుగీను వినయమెల్లను । జులకనగాశౌరిదోచెనీమది॥యో॥

మి॥ నీప్రియసఖి మొగమైన జూడకను కటుల నిన్ను వంచినావు ధరపై
నాప్రియసఖుడ బల్కుమా నవ్వజూతురెల్లవారు నింతయుంచి॥యో॥

చ. కాండవదహనంబు మొదలుగాగల।ఘనకార్యములెల్ల జేసెననుచును
దుండగంబు జూపనాడ కీయడ।ధూర్తనీకు కనులు గప్పియుండెన

మి॥ మొగమిదేమి యింతనీకు యేలర।మూర్ఖనీదు మొగముజూడపోర
దండధరుడైన వెరువనేర । ధర సవ్యసాచ్యాఖ్యవరమనేర ॥యో॥

తే. గీ. మరచి నాడవు మునుమైత్రి । ముందెనిన్ను
మెలగుచుంటివి విశ్వాస । మింతలేక
పాలనేత్రుని దరిమిన । వాడవగుట
దలుపకుంటివి మమ్ముల । ధాత్రియందు

అర్జు- స్వామీ? జనార్ధనా.

తే. గీ. ఎరిగియుంటిని విశ్వాస । మెల్లమదిని
దలుపరైతిరె క్షత్రియ । ధర్మమేమి
ధరణియందైన గలదెయా । దారుణంబు
శరణుయనువాని విడచుట । శౌర్యమగునే.

కృ- చుట్టుకీర్తన—కల్యాణిరాగం—చతురశ్ర—డైలాగు

పల్లి॥ పార్థాయిటు గలహామొందుటేల । సజ్జనపాలా ॥పా॥

అను॥ నిర్ధయాత్మ కుండవనియు । నేనుమున్ను యెరుగనైతి
సర్థిమేమొ, తెలియకనమే । నర్త్తకుమారులతోడ ॥పా॥

1. మనకు గల్గు చెలిమినెల్ల । మధువసుతా మరచినావు
తనయము పొడితెల్లభువిని । నవ్వుకొనుటయే కాని
నీమదిలో సుంతయిక నెనరులేదా కింత । నేను న్యాయముగాను నిన్ను
బ్రతిమాలుచు నుంటిగాన ,నాతో సమరముచేయుట లాతివారు
నవ్వుదురే ॥పా॥

2. అర్జు- దేవా యిం నొవ్వనాడనేలా । త్రిలోకపాల ॥దే॥
ఆన ... లనున్నను । యాలకాపరేదిక్కని
కాప్రుం...ప్ర యనుచును । కాననముల నొదిగియుంటి ॥దే॥
నీపుచ్చిన మే సమ్మతి । నేరమేమి లేదుయనుచు
మీ యిద్దరిలో గలసివచ్చె । మేదివి యత్కారునితో
బోరివిడచు సమయమునా । బావను బ్రతిమాలెనంటి పరి
పరి విధముల లోకులు । పరిహాసించినను గాని । నెవ్వెరపడి
గయుని విడువ । నేను నరకమొందుదునే ॥దే॥

3. కృ- ఒంటరొందికను వినుమా । మున్నా భార్గవరాముడు
తనదుతండ్రి వియోగమున । తల్లితలాందరుకలేదె
గాం యిట్టి యుపమానము లిలను । యెన్నియోగలవు
తనుప్రాలు బుద్ధిపాప్రియము । లని యెరుగవె నీతివలదె
మం ప్రాణ్వజన్మ కథను । మానసముం తెలిసి తిరుగు ॥పా॥

4. అర్జు- అధర్మాపత్తముల చాటువ మనకేలయ్యా । యాడీ తప్పని
వారలు భువిని యనేకులు గలరు
అంపుచేత గాదటయ్యా । నడవినుండె ధర్మజుండు
నీదుమదిని దీక్ష । నికవదలుము యుద్ధకాంక్ష
బదిలముగా మమ్ముబ్రోవు । పరమపురుష యప్రమేయ
వదలకనూ నన్నుగావు ।వరసన్యాశౌఖ్యపోష ॥దే॥

కృ. వ. ఫల్గుణా! నేనెన్నివిధముల జెప్పినను కాబట్టిన కుంచేటికి మూతే

కాళ్లన్నట్లుగా, నీవిపరీతబుద్ధియే, స్పష్టమగుచున్నది, నన్ను తృణప్రా యునిగా దలంచుచుంటివి, యల్లదే చూడుము విశ్వరూపము.

(అని కనులు తెరచుచును.)

అర్జు- (పైకవీక్షించి) స్వామీ! జన్మతరించినది పాహిమాం, పాహిమాం,

కృ- అర్జునా! యింకనైన నన్నూ గయుని విడచెదవా లేదా.

అర్జు- చుట్టు త్రి—శీలా—అటతాళం.

పల్లవి। నీదివ్యాకృతినిజూడ । నేధన్యుడనైతి బావా

అ.ను। సాదుజనులా బ్రోచిరట్టి । స్వామినన్నూ కరుణజూడు ॥నీ॥

1. నీదు దయను వలన మేను । నెన్నో పనులూ జేసితిమీ యధర్మాకార్యములు । యటులుతోచదె నాదుమదినీ ॥నీ॥

2. కృ- యెన్నిరీతులు దెల్పినగాని । యేల వినవూ యర్జునా జను నిపిత జనవాడవు । జక్రిమున బలియయ్యెదవుసుమ ॥యె॥

3. అర్జు- మీదుహస్తములోన నేను । మేను విడచితె ముక్తిదొరకూ కదనమికనూ మానవయ్య । కమలనేత్రి గరుడవాహ ॥నీ॥

4. కృ- నదియు జూపుట నష్టమయ్యెన । నన్ను గెల్వలేవుపార్థా నీదు మనసూచెదరి నోరా।నిందరితెనయా విడువగయునీ॥యె॥

అర్జు- వ. మాధవా! క్షత్రియవంశమునందు బుట్టి, హస్తమునందు ఖడ్గ మును ధరించి, యుండ యెంతెమాట బల్కితివి, బావ! జయా పజయములు దైవాధీనములు గదా, గయుని విడువ.

కృష్ణు- శ్వేతవాహనా! నేను యనంతకోటి యవతారముల నెత్తితిని. అల్లదే చూడుము, క్షీరసాగరమధ్యంబున శ్రీమహావిష్ణువు ద్వితీ యావతారంబగు కూర్మరూపంబును జూడుము.

(నంతట సముద్రమునందు కూర్మావతారము కనబడును.)

అర్జు. (కరముల మోడ్చి.)

మ. చెలివై మాకును బంధుడవై గతియునై । వేదోక్తునై నిల్చియున్
నిలలో గోరిన పల్కువై విభుడవై । యెన్నంగ సత్కీర్తివై
మెలగన్ భూస్థలిలోన మిన్నవయి యి । మ్మేయి కూర్మమైనా వ్యా
కులతన్ మాన్పగ దాల్చినాడ విక నీ । కున్ జేతువే జోతలన్.

(అని నమస్కరించును.)

కృష్ణు- ఫల్గుణా! మదీయప్రజ్ఞావిశేషము జూచితివిగదా, గంధర్వుని విడచెదవాలేదా.

అర్జు- మాధవా! నీలీలామానుషావతార దర్శనంబున నాకు సమరమున నుత్సాహమధికమగు చున్నది. యేమి యన, సాక్షాత్పరమేశ్వరుండవు, సకలసచరాచరములకాధారివి, సర్వాంతర్యామివి, యవతారమూర్తివగు

చ. ఇలనిక నిన్ను గయ్యమున । నింపుగ నేను జయింతునేని నా
కెలమియు కీర్తియుంగలిగి । యెల్లడ నొప్పము లేక యున్న నా
తలయును నీదుచక్రమున । తర్గిన మోక్షముగల్గుగాదొకో
గలను నెరుంగనట్టి నర । కంబును లేకను సౌఖ్యమొందెదన్.

కృష్ణు- ఫల్గుణా! నేనెంత జెప్పినను, యనివేతంబున సాహసముద్రించు నన్ బలికిపోవుచుంటివి యింక నీగురునిహాగము మెప్పరయో వచింపుము.

అర్జు- బావా! గంధర్వునకు నిరపరాధుడగుటచే, వధజేయుటతగదు.

కృ. (కాదప్రిముగో) ధీమూర్ఖుడ! యాగంధర్వుడు యపరాధములేని వాడుగా! యట్లయ్యు నీ గోపమంతయు నావలననే యున్న ట్లున్నది. యింత విశ్వాసఘాతకుండవని, యెరుంగిక నామపాలాది యదుపుంగవులతో గలహించి నాముద్దుసోదరిని నీకిచ్చి పాణిగ్రహణ మొనరించితిని.

అర్జు. (క్రోధముతో) కృష్ణా! యెంతవెఱ్ఱివాడవైతివి. నీసోదరిని మఱియొక చక్కని రాజపుత్రునకు యర్పించకపోతివా! యింత లావణ్యశరీర కోమలాంగి దొరకకున్న కౌపీనధారినై, బ్రహ్మచర్యాశ్రమంబున నుండనే!

కృ. (రోషముతో కనులెఱ్ఱజేసి)

శా. ఔరా! [illegible] నేను ధర్మపై । యత్యంత సం[illegible]
పోరా! [illegible] నీవికను యీ । పోరాట[illegible] నేలరా
యారా! [illegible] జూడనగు నా । యత్యం[illegible]బగురా
యేరా! [illegible]మటకురా । యేలోకము[illegible]

వ. ఛీ! నీ [illegible] నీచమతీ! నీకల్మష [illegible] చాలింపుము. నీమోమువీక్షింప మహాపాతకము సంప్రాప్తించును. నా[illegible]బొమ్ము. (అని పాదము [illegible])

అర్జు. ఆర్తత్రాణపరాయణా!

సీ. నీపదంబునెగదా । నీరధికాంతయా
[illegible]గబుట్టెను మహా । ఘనతకెక్కె
నీపదంబునెగదా । నెలతయై భువినిల్చె
నడవిని బడియున్న । బడుగురా[illegible]
నీ పదంబునెగదా ॥ నిరతంబు దేవతల్
సేవించిసంతోష । చిత్తులైరి
నీ పదంబునెగదా । నిక్కువంబుగబలి
పాతాళమందున । పరగుచుండె

తే. గీ. నట్టి నీపాదపద్మము । నమలచరిత
నొచ్చెననుచును నామది । నొవ్వసాగె
పాదమిటుదెక్కు యొత్తెద । భద్రతేజ
యఖిలగుణనిధి సర్వేశ । యార్తరక్ష. (పాదము [illegible]త్తబోవును)

కృ- మత్తకోకిల—దైలాగు.

1. ఘోరిమూఢ పరాక్రమంబిక । నోరుమూయర చాలురా
నోరిదాంవ వీరులక్ష్నల । బారదోలిన ఘనుడవై
పౌరుషంబిక లేకకాళ్లను । బట్టియొత్త ఘనంబెరా
బారు చాలును మానుమోరి శ । భాషునిన్నెచ్చంగ నీశుడే॥

2. అర్జు- పౌరుషంబిక లేదుయంచు । పరాభవంబిక జేయకూ
దారుశాస్త్రము నామచేతను । ధాటిగా యికనుండెగా

3. కృ- ధారుశాస్త్రము నాశుపతము ని । వారమెవ్వరు గాంచరూ
బారిపోనగ నాచెనీశుని । వారనాతనిగెల్వగన్

4. అర్జు- మీరునాకిక దెప్పవాకిము । మృచ్చులాంతరకాసురుల్
వీరు తావరి జంపితీవిక వీలుగానదిచాలునూ

5. కృ- నాకుకానది నాకుగాంబున । నాదుభార్యను నీకగా
వేరెజూచుచు నూరకుంటివి । పేరుగొప్పది నూరకో

అర్జు- వ. మేము ప్రకంచకనక్కనున నోడంబడియుండుటచే, నూరకొన
వలసివచ్చెనుగాని పౌరుషములేకగాదు. యీగిపినాంతరమున
మేము కౌరవులనెల్ల నిర్మూలము జేయుచున్నాడె, మాబలపరా
క్రమ శౌర్యము నీవు చూడగలవు.

కృ- యీడాంభిక వచనా ప్రగల్భములకేమిలే! యాధార్తరాష్ట్రిలు
నంత బలతేజోని హీనులుకారు. నికనూరకుండుము. సిగ్గుచేమూ
లకూర్చుండక శిగును ని బల్కుచుంటివి. తల్లిపుట్టిల్లు మేన
మామలనద్దనా దాచికను.

అర్జు- చుట్టుకీర్తన—బారువా—చతురశ్ర—దైలాగు

1. పల్లి అల్లరిబావయ్య । ఓపల్లరిక్రిష్ణయ్య । ననులుచదనముజేయకు
మీరేడ ॥అ॥

అను॥ కల్లలేలనాదేవరా । కల్మషమది యేలనీకు । కరుణజూచి గయుని గావుమా ॥అ॥

గంతులేల బావనీ । రంతుదెలిసెపోవ । నీజిత్తులింకలేవా
కాంతలగోరి దాం । గతనముకుమారీ । మీగడపిడతలుజారీ ।
యెవ్వనమున జేసినట్టి యాయాదవులిండ్లపనులు ॥అ॥

2. కృ- నాధాటిమెరుగవేర । యోదబ్బర వంకాడ నీనిబ్బరంబు లెటుల పోయెనోర । వాడులేలనాదేవరా । వానుదేవుడనిమెరిగి వదలుము గంధర్వునికాను ॥నా॥

జనునృలికను కాలోనా । జకొమికనుపోదు । జనాపవాదునీదు ।
నీముఖముజూడరా । పాపహేతువౌనురా । పౌరుషమేలలేదురా।
కదనమునగనా రాజసూయముగాదు । గలహమెనీనుమట వ్రాసె నేమిసేతురా ॥రా॥

3, అర్జు- కాను కానుబాలా । నను మాపుకేసుతావా। నాకీర్తినిలుపలేవ కదనమ గనూ నేనువెనుకనుపోను । నిలచిచూనుమికాను । కాంతలమధ్యమనుండి గంతులిడుటయనుగాదు । కుదురుగాను గాయుటకు గోర్వులుగావు ॥అ॥

4. కృ- నీదుబుద్ధిచెడెనూ । యింత పాపివైతివికనూ । నీసరుపుగాలిపోను కారడవినుండవె । ధార్తరాష్ట్రులకీవె । దాసుడవౌదువునీవె ।
నీపాట్లికముందునుండె । నేనుజూచెదనుపోరా । నేపాటిఘనుండవాని । నేలయెదురనాడితివి ॥నా॥

అర్జు- నీదుమేలుచేత యిలబాధవచ్చెఘాత । నికతప్పిపోదువాత్రి॥
యడవినుండమె । యెన్నోయిడుములుబడమె । రాజ్యము దూరముగామె । నీనుకృపనుజూపనున్న । నిలరాష్ట్రము నేలుదుము।
నరమలాత్మ నీవలనే । సకలబాధ లబ్బెనూను ॥అ

6. కృ- నీదుమేలుగోరి । యాఖర్వబలులబోరి । నేకష్టములనుజేరి । కావ

రమేశ! కనులుమూసినవేర । కరుణజూడగరార । వదలిపోయెచక్రి
వలన । గనిబాధలిలనుమాను కదనమునకు రమ్మికను కవిసన్యా
సాఖ్యావరదు ॥దా॥

వ. (క్రోధముతో) ఔరా! యేమిరా! నిగర్వాంధకార పరిసంగము
నంతకంతకు మేరమీరుచున్న దే! యింతమర్యాద విహీనుండవై
బలుకుచున్న నీదుగళమును నిమిషకాలంబున మదీయ సుదర్శ
నంబుచే ద్రుంచెద గాచుకొమ్ము.

అర్జు- నీసుదర్శనమునకు సమానమగు విశ్వకర్మ నిర్మితమగు గాండీవ
మున్నదిలే!

కృ- ఓరీ! మూర్ఖవాచాధమ!యడవియందుండు కొండబోరియలలో సంచ
రించుచు మృగపక్షి కీటకాదులను దునుమాడు బోయవానివగిది
వింటిబద్ద బట్టినంతమాత్రమున, యెవనికి భయముకల్గును.

అర్జు- నేను నీవనినట్లు బోయివాడనె! నీవు దొమ్మరయాటలయందుండు
హాస్యగాడ వానిచేతనుండు జల్లెడవంటి చక్రమునుబట్టి నీవా
మమ్ముల బెదరించువాడవు.

కృ- చుట్టుకీర్తన—హిందూస్తానితోడి—చతురశ్రి

1. పల్లి యెంతవాడవొ యర్జున ॥యెం॥ ఛీ! ఛీ! ॥యెం॥

అను। యింతవాడ వగుటయెపుడు । యెరుగనైతి దుర్మదాంధ ॥యెం
వాపాత్ముడ నీముఖమును యీాపై నేనెటులజూతు
పాపమనుచు యెరుగలేక । బదరుచుంటివ తులువా । యెదురు
కొంటివ । నీతిని మరచియుంటివ । సారథి మాటలువినవ ।
యెందున ఘనుడవై తివ

చ॥ పంకువంటి స్నేహామిలను । భంగము గావించినావు
మొండిబ్రతుకు బ్రతకనేల । మండలబతు లెల్లదూర ॥యెం॥

2. అర్జు. పరుసములాడకుబావ ॥ప॥

పౌరుషంబు లేనితనువు । ధరయన్నను గార్యమేమి
సుసు ల మాంధాతాదులు । ధరితమతో గొంపోయిరె
సరిజ్ఞుడవె । చాలును మన్నదింటవె । గొల్లపాలుగుడువవె
ంయుచే గుణములు చెడవె । యుత్తముగూడితిగావె
మి। భువినిరాజులెవరైనను । పోరుగల్గి తిరిగిరేమి
సవినయముగ బల్కుమికను । సవ్యసాచి నేరమేమి ॥ప॥
3. కృ- చాలుచాలు మూర్ఖాసీ । శౌర్యమెల్ల తెలసెపోర
యిల వీరుడవై తివేని । కులసతికోక లొల్వగా
సంబుల బడయదోృయగ । యిల్లాగలయ గాల్చగ । విషమూ
పెట్టి గుడుపగ । బృహదృథ సుతుడు గొట్టగ
మి। మెండుబోయె నీపౌరుష । మొగుల మూల గూర్చుంటివి
బంధములు బాపుమనుచు పాదములను బట్టలేదె ॥యెం॥
4. అర్జు- పౌరుషంబు లేకగాదు । పరుల్దెలసి మాటలాడు
వరక్షత్రియ వరులలోన దశరథుండు । వసుధమడియడె భూ
మిలో బలియునుండడె । శిబిరిన కండలివ్వడె । హరిచంద్రు
మాలగొలువడె । ధర్మజు డడవి నుండడె
మి। ధర్మపై మమ్మల దెప్పుట । తగునా వసుదేవ తనయ సా
టిరారు మాకు మీరు । సరి సరి యిక నూరుకొనుము ॥ప॥
5. కృ- బిడియమించు కంతలేక । బిచ్చమెత్త యరిగినారు
జపముచుండు రాజులను । చంపుటగాదు । పడతిని మోచుట
గాదు । ఝడియక యేవ్వరును నొకతెకా పెండ్లి యాడుటగాదు
గుడ్డవంటికిలేదు । నడవుల నుండుటగాదు । కుడువను కాసును లేదు
మి। అంతలేసి పనులకుమీ యన్న దమ్ములే లెగుదురు
సంతకుమీ సాటి మేము । నగుదుమనీ దెలుపలేదు ॥యెం॥

6. అర్జు- అనుగుకొనుట । మాకుకొత్త విద్యయుగాదు
అనుగులు మూడమగలేదె । పొడుగు లేక యలబలినీ
బంధుపనులు నీతో మేము । బడయగలామె మామను
మనుపగలామె ! వెన్నలు । గుడువగలామె । గదుపుల నడుప
గలామె కోకల । తడువగలామె
మి॥ మగువలు దిట్టుచునున్నా । మరలియుంటిగాగాని
నగుబాటగునట్లునున్న । నాతిచె తన్నులుదింటిమె ॥ప॥
7. కృ- కారులుపేలిన నాలుక । ఖండలుగా జీల్చెదనుర
పేరులేక నిన్నపుడే । పెద్ద కడ కంపెదనుర । బుద్ధిమెరుగవా ।
చిన్నపెద్దలుగనవా । ప్రకృతి పద్ధతుండవా । గయునా వద్దకు
తేవా । చక్రపు మద్దుజూతునా
మి॥ నగమానుది యైనశివుని । సమరమునను గెల్చుటయా
భగవంతుండని యైనను । భావమునను దలుపవైతి ॥వెం॥
8 అర్జు- నగమానుది యనుచుశివుని । సరియగునే హాసియించుట
యదణితముగ సంబుధిని । యసురసురలు తరచునపుడు
మొగ వాడవై తివ । పంది వగలుగుల్చిన । పతికై మిగుల
నేడ్వవ । తల్లిగ యశుమతకృంపవ । వేగ్రెం తెగవంపవ
మి॥ యిన్నిచేష్ట లెరిగినీవు । యెక్కిరించు చుంటివయ్య
కృష్ణనకాల్దరిపురమున । కవిసన్న్యాసాప్యునేల చిన్నకృష్ణ ॥ప॥
కృ- వ. ఔరా! నీనుప్పాండిత్యము మేరమీరుచున్నది.
మ. మునునేజేసిన మేలులన్నియును నీ । మోమున్దగగ లేవురా
జనుమీ యింతననాథవంచు నెరుగన్ । హాలంగ లేనైతియో
కనుమాయోరి మదాంధనీకనులు నిం । కగ గాన వాపూర్తనీ
వనగగ నెంతబలుండవౌర వినరా । నైరంబు నీకేలరా.
వ. ఛీ మూర్ఖుడా ! నీకనేక యుపకారంబులుజేసినాడ. వాటినన్నిటిని

మరచి మమ్ముల నెదుర్కొనసాగితివి. మేములేకున్న నీపాట్లు మిగానుండునో.

అర్జు- ఆ! యాలాగుననేనిజము.

సీ. నీదయచేతనే । నిఖిలరాజ్యముబోయి
వసుధపై మాకెంతొ । వసటగలిగె
నీదయచేతనే । జూదంబునోడినాము
బిక్షులమైయడవి । బట్టినాము
నీదయచేతనే । గాదెయా మయసభగ
యవమానమొంది । మతివతోడ
నీదయచేతనే । నేర్పునగౌరవుల్
మమ్మిట్టులనుజేసి । మసలుచుండ్రి

తే. గీ, నీనుదయవల్లకానల । నిలచిమేము
కట్టగుడ్డయు తినవంట । కంబులేక
కందమూలాదులనుదిని । కాలిలుచుండ
దెప్పమీకిది సమయంబె । దివ్యచారి.

కృ- ఓరీ! దుర్గర్వపరిలాప. నీచమతీ! మేముచేసిన యుపకారంబులు నీక తినబుద్ధికి నపకారంబు లయ్యెకాబోలు.

అర్జు- ఔను. నీకటాక్షవీక్షణ ఫలితంబు మమ్ముల నరణ్యావాసమే దిక్కైనది. లేకున్నచో రాజ్యసుఖంబనుభవించుచు నీవలెనే యుందుము.

కృ॥ కులటా! యిక నీగంభీరవాక్యంబులకు గట్టిపెట్టి గయునివిడచెదవా లేదా?

అర్జు- (ధాటిగా) నేనుముమ్మాటికి విడువను.

కృ- అట్లయిన్న త్వరలోనే వీరస్వర్గమధిష్టించగలవు.

అ- అదివేరేయభిప్రాయము. జయాపజయ నిర్ణయమెవరిసాధ్యమగును.

కృ- చుట్టుక్ద్రగన—కల్యాణిరాగం—చతురశ్రి

పల్ల॥ చెడిపోయెదవనుచు నెంతజెప్పిన । చెనటివయ్యు కాలుదువ్వు చుంటివి

అను॥ మడసెదవికజూడుమోరి క్షణములో । మఘవనుతాయము పురం బుజూతువు ॥చెడి॥

మి॥ వెడగుబింక మేలపోయెదవురా । పీరుడంచు నేలపొంగెదవురా
కడకునీదు ఖర్మమెటులనుండెనో।గాంచనేను యేమిచేయగలను॥ చె॥

అ- (పై యన్వయము)
శరణుయనుచు వేడినట్టివారిని । శతృత్రికీయ పాపమొనవుజుమ్మా
ధరణిజనములెల్ల నవ్వజూతురు । ధర్మమెల్ల తప్పిపోయిరనియును

మి॥ మరణమేగల్గనీదు కరమునకు । మంచిమగుటపుణ్య మొనవులెమ్మా
నరకమేమిలేక జేయుజన్మకు । నన్నునిందపాలు చేయకయ్యా ॥శ॥

కృ- (తనలో) సరి,సరి, యిక నూరుకొనకూడదు. (అనిఖడ్గము నొకచేత బట్టి సుదర్శనము నలంకరించి) అరేమరాత్మా! మదీయచక్రాన లంబునకు బలియగుచున్నాడవు. యిదేగాచుకొమ్ము. (అనిచక్ర మును జూపుచు ఖడ్గముచేవేయును)

అ- (మూర్ఛనొందును)

కృ- (వెలవెలబోయి) ఆహా! నేనెంత కఠినహృదయుండను. నాముద్దుల మరదిని చేతులార నిష్కారణముగా దృంచినాడ.

సీ. బంధువుల్ నాకెంతొ ।బహువిధంబులజెప్ప
చెనటినై జంపితి । చేతులార
సోదరివదనంబు । జూచుటల్ యెట్టుల
చెనటినై జంపితి చేతులార
నాతల్లిదేవకి । నాకునీతినిజెప్ప
చెనటినై జంపితి । చేతులార

కామినీజనులెల్ల । కయ్యంబువలదన
చెనటివై జంపితి । చేతులార

తే. గీ. అయ్యొఫల్గుణనాచేత । నణగినావ
బావ! బావ! యటంచును । పలుకువాడ
వకట యేగతియేగుదు । ద్వారకకును
భవ్యగుణసాంద్రి నుతగుణ । పార్థ! పార్థ!

క. అనియందు । జచ్చునాడేటు
కనగలడోకో ప్రాణములను; । గానన్ నేనా
చెనటియును యుద్ధకారకు
డునుయగు గయుద్వంచి యిపుడె । నొందెదచావున్.

వ. (రౌద్రిముతో) గంధర్వాధమా! గయా! యిదేకడ తేరితివి.
(అనిపరుగిడబోవును)

అ- (మూర్ఛదెలసి)

తే. గీ. అహహాకృష్ణుడ యప్పుడే । యరుగబోకు
యితడు జీవించియుండనీ । వతనిదరికే
నేగలేవయ్య యెప్పటి । కేగలేవు
చేతనైనచో నన్నిటు । చెండిపొమ్ము.

కృ- (తనలో)

ఆ. వె. ఇతని మొండితన మ । దెంతో హాశ్చర్యము
చింత చావపులుపు । చెడని యట్లు
గాన యితని మొదట । ఖండించివైచిన
పలుకు లివ్విరావు । పార్థునుండి.

వ. మించినదేమి! అర్జునా! అట్లైన గయుడు, నీవు, మీమీపితా
మహుల దర్శనము చేతురు. చూడుము.

అర్జు- కృష్ణా! యీసారి గాచుకొమ్ము. (అని గాండీవమును నెక్కు-బెట్టి శరమును విడుచును.)

కృష్ణు- (మూర్ఛనొందును.)

అర్జు- (వెలవెలబోయి కృష్ణుని మీదబడి) హా మాధవా! పాండవపక్ష పాతీ! త్రిభువనరక్షక! నిన్నుగురించి ముల్లోకములు వగచును గదా! నేను మరణించిన సుభద్ర పాంచాలు లిరువురే శోకింతురు! సకలభూత దయాపరుండవగు నీవిషయమై సర్వజనంబులు దుఃఖింతురుగదా.

సీ. నినుజంపి పాపినై । నెగ్గొనర్చితి బావ
దేవకి దేవులు । దిగులుపడగ
నినుజంపి వసుధలో । నెల్లమానవకోటి
కపకారినైతిని । కమలనేత్ర
నినుజంపి ధూర్తునై । నిర్మలాత్ములు సత్య
భామ రుక్మిణికెంతో । పాపినైతి
నినుజంపి క్షితిలోన । నెల్లయాదవులకు
నాపదదెచ్చితి । నౌరయిటుల

తే. గీ. మాకు దిక్కెవ్వది యితరుల । మాటలేల
మెల్లభంగుల బాండవు లే । పుమీర
నుండగోరెడి వాడవే । యువిధనిచ్చి
కృష్ణ! నాపాలిదైవమ । కృష్ణ! కృష్ణ!

క. పసితనమున । నుండియు మన
మిసుమంతయు నొకరి కొకరు । వీడకనున్నన్;
కసితనముచేత నిన్నిటు
పసదూల్చితి నీతోవత్తు । ప్రతినయునెగ్గన్.

వ. గావున నేనిప్పుడే నీసన్నిధింజేరెద (అని తన కంఠమునకు బాణ ముచే నెక్కుబెట్టును.)

కృ- (తెలివినొంది రౌద్రముతో) ఏమీ నీప్రతిజ్ఞ నెరవేరెనా, మూర్ఖుడా! గయుడెచ్చటనుండె.

అ- గయుడెందులకు, ముందుగా నన్ను జయింపుము.

కృ- (రౌద్రముతో)

శా. ఔరా దుర్మద నేను విశ్వపతినై । యన్నింటయున్ యుండియున్
సూరాగేశ్వరునై ధరన్ మెలగియున్ । వోద్యంబుగా నుండ యీ
వీరాత్మం తలద్రుంచ నేనిభళిరా । నీరుండనే చక్రినే
యేరా గాచుకొం రక్తధారలొలుకున్ । యీ చక్రిభానంబునన్.

(అని సుదర్శనమువదల నుద్యుక్తుండౌను.)

అ- క్రిష్ణా! నాప్రతిజ్ఞను యిట్లు వినుము.

శా. నేనే ధర్మజు సోదరుండనగు దే । నిన్ సర్వకామ్యార్థసం
దానం బొప్పగజేయు దుర్గకును భ । క్తాగేశ్వరుండై తి నే
నే నాకుంతికి పుత్రుడై మెలగితేనిన్ । దివ్యగాండీవమున్
బాణంబిప్పుడు గృష్ణుజంప తగదే । భవ్య ప్రతాపంబునన్.

(అని గాండీవము నెక్కుబెట్టును.)

కృ- అర్జునా! నీయాయువు సరిగాచుకొమ్ము.

అ- క్రిష్ణా! నీవు యమపురంబు జూతువులెమ్ము.

(వెంటనే ఈశ్వరుడు ప్రవేశించును.)

ఈశ్వ- (తనలో) ఆహా! యేమీ! యీ యల్లకల్లోలము, నరనారాయ ణులే, యిట్టి ధీకులో యుండెనా. (అని యిరువుర మధ్యజేరి హస్తములన్ బట్టుకొని) కృష్ణార్జునులార! యాగు, మాగుము, మీ యిరువురకిట్టి పగజెల్లునె. బదరికాశ్రమంబున యనేకవేల సంవత్సరములు, తపమునల్పి నరనారాయణులై, యాదవ పాండ

వాంన్వయములందు నుద్భవించి చిరకాలము ప్రియమైత్రిఁ మెలంగి మీరు యిట్లు సమరమునకు నుత్సహింప ముజ్జగముల యందును, పరిహాసింపబడుదురు, గాన మీకు తగదు, శాంతి నొందుము.

కృ- ఉమామహేశ్వరా! వీరియిరువుర తప్పులు క్షమించ తగినవికావు.

అర్జు- నీలలోహితా! నేరమేమియు నాయందు లేదు, తప్పులన్నియు నావాసుదేవుని యందే యున్నది.

ఈశ్వ- తప్పునకు మీరందరు సమానులే, యేమందురా,

ఉ. ఇమ్మహి నున్నవాని నిక । నేమియు జూడక నే గయుండు దా
నుమ్మను నాయతప్పునది । నూహనునెంచక వాని నీ కరా
స్త్రమ్మున వేయుటన్ బలుక । నౌనెమదిన్ నిక నీది తప్పునే
డిమ్మనముల్ విచారణము । జేయక పార్థుని తప్పుగున్ నిలన్.

వ. గావున! మీయిువ్వరి యందును తప్పులున్నవి గనుక సంధిజేయుటయే నాయభిమతంబు.

(అంతట గయుడు ప్రవేశించి నమస్కరించును)

గయు- మహాత్ములారా! మీయందరిని గూర్చి నేను ధన్యుడనైతిని.

ఈశ్వ- మాధవా! గయుడు నీపరమ భక్తుడు గాన యతని యాదరింపుము.

గయు- దేవాదిదేవ! కృష్ణా! నన్ను గాపాడుము.

(అని పాదముల బడును.)

అ- దేవకీనందనా! గయుని క్షమియించి నన్ను బ్రోవవలయును.

కృ- (గయుని చేరదీసి గయుడా భయము దక్కియుండుము (అర్జునుం జూచి) ధనుంజయా యాగ్రహముచేత నన్నమాటలు పాటిశేయుట భాగ్యముగాదు.

అ- భావా! సచ్చిదానంద స్వరూపుండవగు నిన్ను నెంతయో దూషించినాడ నాతప్పులను మన్నించి కృతార్థునిగాజేయుము.

కృ- గరళకంఠుని దర్శనంబున నందరికోపములు చల్లారినవి మహాదేవా! యీ ధనుంజయుని ధైర్యము శ్లాఘనీయమే.

ఈశ్వ- నిజము నిజము.

(అంతట ధర్మరాజు భీమనకుల సహదేవులు ప్రవేశించి శివునకు నమస్కరింతురు.)

ఈశ్వ- దీర్ఘాయురస్తు! ధర్మరాజా! నీయదృష్ట మేమని వచింతును. యీ కృష్ణభగవానుడు నీమరది యగుటచే, ధన్యుండవు. సకలసామ్రాజ్య సంపత్తిని నొందగలవు, నీధర్మబుద్ధికి మెచ్చితిని, కావలసిన వరంబులు కోరుకొనుము.

ధర్మ- బాలచంద్రమౌళీ తమకటాక్ష వీక్షణంబుచే, నన్నియూసిద్ధించె. యేమియున మీదరిశనభాగ్యమే మహాభాగ్యమాయెను.

అర్జు- అందరమూ కృతధన్యులమైతిమి.

ధర్మ- స్వామీ! నాయభీప్రాయము చిత్తగింపుడు.

చ. ధరనిక పాడిపంటలును । తద్దయుగల్గియు సౌఖ్యసంపదల్
తరగని భాగ్యముల్ గలిగి । దానగుణంబునపారమై యిలన్
సరగున రాజులందరికి । సౌఖ్యమునిచ్చి విరోధమేమియే
తెరగున లేక జేయుమిక । దివ్యగుణాకర సర్వభూమణా.

ఈశ్వ- తథాస్తు. (అని నిష్క్రమించును.)

మంగళహారతి

సురటరాగం—చతురశ్రి.

పల్లః మంగళమో వురగశయన । మాధవ జయమంగళం
అనుః రంగనాథ లక్ష్మీరమణ । రాధాకృష్ణ మంగళం ॥మం॥
1. కుచేలుని బ్రోచినట్టి । కోమలస్వరూప నీవు
గాచి రక్షించుస్వామి । కమలనేత్ర గరుడవాహ ॥మం॥

2 గోవర్ధనగిరినెత్తిన । గోపికామనోహరా
నవనీతా చోరమాకు । నీవెగతియౌ దేవా ॥మం॥
3. ధన్యాత్ముల మమ్ముజేసి । దయతోగొను మంగళమిదె
సన్యాసాఖ్యునిబ్రోచిన । స్వామిపరాత్పరనీకు ॥మం॥

గద్యము.

ఇది శ్రీకృష్ణ పరమాత్మ కరుణాకటాక్ష లబ్ధకవిత్వ
అభినవ సగోత్రోద్భవ భవనవసూత్రి తిరియాం
రిషేయ ప్రవర సామశాఖా భవనవ రుషిః
మండాన్వయవంశపయఃపారావారరాకాసు
ధాకర మల్లయాఖ్య పౌత్రనిరంతరసర్వే
శ్వరారాధన పాపయాఖ్య గృహాల
క్ష్మి గడ్డిమాంబికా సుపుత్రసక
ల విద్వజ్జన విధేయ సన్యా
శయ్యాచార్యనామధేయ
ప్రణీతంబైన గయోపా
ఖ్యాన నాటకభజన
యంచలిపంచమాం
కము సర్వము
సంపూర్ణము
ఇదిశ్రీకృ
ష్ణార్పణ
మస్తు.

గ్రంధపోషకులు

—:)o(:—

1 బ్ర॥ కవులూరి సూర్యనారాయణాచార్యకవిగారు, రాజమహేంద్రవరం.

2 బ్ర॥ ఆమదాలపల్లి వెంకయ్యాచార్యులుగారు, వాస్తుజ్యోతిష్య పండితులు, నిండ్రకొలను.

3 బ్ర॥ మహాత్మా మానేపల్లి సత్యనారాయణాచార్య సిద్ధాంతిగారు, అర్తమూరు రామచంద్రపురంతాలూకా.

4 బ్ర॥ అయినవిల్లి విశ్వనాథాచార్యులుగారు, నారాయణపురం.

5 బ్ర॥ తూరుబాటి గణాధీశ్వరాచార్యులుగారు, రాజమహేంద్రవరం.

6 బ్ర॥ మండా వీరభద్రయాచార్యులుగారు, కానూరు.

7 బ్ర॥ మండా కొండయాచార్యులుగారు వునికిలి.

8 బ్ర॥ ముంతా గురుమూర్త్యాచార్యులుగారు, తూములూరు.

మఱియు, నీ నాటకప్రదర్శనమునకును, గ్రంధప్రచురణకును, ఆదరణాభిమానములు జూపుచున్న, నామిత్రులగు, మదీయ గ్రామవాసులకెంతయు కృతజ్ఞుడను.

ఇట్లువిధేయుడు.

బాలకవి సన్యాశయ్యాచారి.



శ్రీరామాప్రెస్, రాజమండ్రి.

ప్ర క ట న.

—

అచ్చుతీరి సిద్ధముగా నున్నది.

గయోపాఖ్యాన నాటక భజన వెల రు 1—0—0

నాచేరచియింపఁబడి అచ్చునకు సిద్ధముగానున్న గ్రంథములు,

సీతామనోవల్లభశతకము.

శృంగార రసపూరితమగు మేఘరంజనీవల.

సుగ్రీవిజయ నాటక భజన.

☞ వలయువారు:—

బాలకవి మండా సన్యాశయ్యాచారి.

పశ్చిమగోదావరిజిల్లా, నిడదవోలుతాలూకా, వేలివెన్నుపోష్టు,

కాల్ధరి.